


**వైద్యసేవల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు : కలెక్టర్**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 04 జులై , 2025 | పేజీలు : 06

# వనమహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** వనమహోత్సవంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన 59,884 వేల లక్ష్యాలను 18 శాఖలు సమన్వయంతో పనిచేసి ఇచ్చిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు, రిఛార్జి స్ట్రక్చర్స్, స్వచ్ఛభారత్ మిషన్, స్వేచ్ఛ సర్వేక్షన్, శానిటేషన్‌పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా డిఆర్‌డివోకు 28,870 వేలు, మున్సిపల్ శాఖకు 15,532 వేలు, అటవిశాఖకు 4,320 వేలు, వ్యవసాయశాఖకు 3,831 వేలు, ఇరిగేషన్, సిఎడి శాఖలకు 2,578 వేలు కేటాయించడమైనదని వీటికి స్థలాల ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద ఎస్టిమేట్ జనరేట్ చేసి డిఆర్‌డివో మొక్కలను పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గుర్తించిన ప్రాంతాలలో ఫిట్టింగ్ ప్లాంటేషన్ చేసి టిజిఎఫ్, ఎంఎస్ సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. ఎంపీడీవోలు హరితవనాలు, అటవి ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలాల్లో మూడు విఐపి స్థలాలను సిద్ధం చేసుకోని ఉండాలని, అటవీశాఖ సిబ్బంది సమన్వయంతో స్థలాలు ఎంపిక చేయాలని, నర్సరీల నుండి మొక్కలను గుర్తించిన ప్రాంతాల్లో ఏ ప్రాంతానికి కేటాయించబడిందో మ్యాచింగ్ బ్యాటింగ్ ప్రక్రీయ చేయాలని తెలిపారు. రెవిన్యూ ప్లాంటేషన్ మూడు అడుగుల పైన మొక్కలు నాటాలని తెలిపారు. పాఠశాలలు, వేల్పేర్ హస్టల్‌లో మునగ, కరివేపాకు, ఉసిరి, మారేడు, వెలగ మొక్కలు నాటాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలలో ఉన్న గ్యాస్‌లలో మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్సైజ్‌శాఖ వారు 94వేల మొక్కల లక్ష్యంగా వీటి కోసం 88 ఎకరాల సోసైటీ భూములను గుర్తించడం జరిగిందని, వీటిలో ఈత, తాటి మొక్కలు నాటాలని, అన్ని శాఖల అధికారులు తమకు ఇచ్చిన లక్ష్యాలను సెప్టెంబర్ కల్లా పూర్తి చేయాలని అదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమంలో సంబంధిత అదే శాలు జారీ చేశారు. గ్రామాలలో రహదారుల పరిశుభ్రత ఉంచాలని, సీజనల్ వ్యాధుల పట్ల చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ ఇండెక్స్ డీఎల్పీవో నారాయణరెడ్డి పిపిటి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా పరిశ్రమల అధికారి సీతరాంనాయక్, తెలంగాణ డిఈఈటి ప్లాట్వారం పరిశ్రమ సహకారం ద్వారా వేలాదిమంది యువతకు ఉద్యోగ ఆఫర్లను పొందడంలో సహాయపడుతుంది. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ ద్వారా అభ్యర్థులకు ఉద్యోగాలను సులభతరం చేసింది. యువత ఉపాధి అవకాశాలు పొందటంలో సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో వివి అప్పారావు, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, డిప్యూటి సిఈవో శీరిష, డిపివో యాదయ్య, డిఎల్‌పివో నారాయణరెడ్డి, సంబంధిత శాఖలకు చెందిన అధికారులు ఎంపిడీవోలు, ఎంపివోలు పాల్గొన్నారు.

# గృహాలకు అద్దె చెల్లించాలంటూ ఎన్ఎస్‌పి అధికారుల హల్ చల్

## నాడు 'అభయం'.. నేడు భయం...



**ప్రజాపక్షం/నందికొండ:** రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన సొంత గృహాలకు అద్దె చెల్లించాలంటూ ఎన్ ఎస్ పి అధికారులు గృహ యజమానులకు గురువారం నోటీసులు ఇస్తూ హల్ చల్ చేశారు. వివరాల్లోకి వెళితే గత ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోఉన్న హిల్ కాలని,పైలాన్ కాలనీలోని ప్రభుత్వ గృహాలలో దశాబ్దాలు గా నివాసం ఉంటున్న నివాసితులకు 59 జీవో ద్వారా తమ సొంత ఇంటి కల సాకారం అయ్యిందనే ఆశలు అడియాశలు అయ్యేలా సాగర్ బి అండ్ ఆర్ అధికారుల ప్రవర్తన తీరు అద్దం పడుతుంది.గత ప్రభుత్వం59 జీవో కు సంభిందించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ప్రభు త్వ గృహాలలో ఎవరైతే 14 సంవత్సరాల పైబడి నివాసం ఉంటున్నారో వారికి తమ సొంత ఇంటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో 59జీవో ద్వారా అర్హులై న438 మంది లబ్ధిదారులలో 258 మంది కి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ హక్కు పత్రాలు అందివ్వడం జరిగింది. మిగిలిన 180 మందికి కొన్ని సాంకేతిక కారణాలవలన అది కార్యరూపం దాల్చలేదు. అంతలోనే ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం రావడంతో మిగిలిన లబ్ధిదారులకు సంభందించిన నిర్వహణ ప్రక్రియ కాస్త అటకకెక్కి కూర్చుంది. అయితే కొద్ది రోజులు గా ఎన్ఎస్పి అధికారులు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ఉన్న గృహా యజమానులకు బకాయిలు చెల్లించాలంటూ గురువారం బలవంతంగా నోటీసులు ఇస్తూ ఉండటం చర్చనీయాంశమైంది అర్హులైన నివాసితులు గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ రేటు ప్రకారం ప్రభుత్వానికి గజాల లె క్కన లక్షలు చెల్లించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ హక్కు పత్రాలు తీసుకుంటేఇప్పుడు అందుకు భిన్నం గా పరిస్థితి మారి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యి హక్కు పత్రాలు తీసుకున్న గృహాలు అద్దె బకాయిలు చెల్లించాలంటూ నోటీసులు ఇవ్వడం విడ్డురంగా ఉందని అన్ని సక్రమంగా ఉంటేనే కదా రిజిస్ట్రేషన్ చేసేది అద్దె బకాయిలు ఉంటే రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు వచ్చిన తర్వాత పురపాలక సంఘ పన్ను చెల్లిస్తారు కానీ ప్రభుత్వ అద్దె ఎలా చెల్లిస్తారని స్థానికులు నిలదీస్తున్నారు.

# కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం

## జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ఈ నెలలో వరంగల్ లో నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో యాదాద్రి భువనగిరి ,నల్లగొండ, సూర్యాపేట, జిల్లాల పోలీసు అధికారుల, సిబ్బందికి యాదాద్రి జోనల్ స్థాయిలో కేసుల దర్యాప్తు, పోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, నేర పరిశోధన ఫోటోగ్రఫీ,వీడియోగ్రఫీ,కంప్యూటర్ అవేర్నెస్,డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ టీం,లాంటి అంశాలపై జోనల్ స్థాయి డ్యూటి మీట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రతి రోజు విది నిర్వహణలో కేసుల దర్యాప్తు, నేర పరిశోధనలో ఎదురవుతున్న అంశాల పట్ల సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని అవి ఎంతో దోహదపడతాయని అన్నారు. మనం నిర్వహించే విధుల పట్ల మెలుకువలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ జోనల్ స్థాయిలో నిర్వహించే కేసుల దర్యాప్తు ,పోరెన్సిక్ సైన్స్,ఫింగర్ ప్రింట్స్, నేర పరిశోధనలో ఫోటోగ్రఫీ, విడియో గ్రఫి, డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ టీం, లాంటి అంశాలలో పట్టు సాధించి జోనల్ స్థాయిలో నుంచి రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఎంపికై యాదాద్రి జోన్ కి మంచి పేరు తీసుకురావాలన్నారు. అడిషనల్ ఎస్‌పి రమేష్,ఏ.ఆర్ డిఎస్‌పి శ్రీనివాసులు, నరసింహా చారి,రిజర్వు ఇన్స్పెక్టర్లు, శ్రీను,సంతోష్,హరిబాబు,సూరప్ప నాయు డు పాల్గొన్నారు.





## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన కళాశాలలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకోని మాట్లాడారు. కళాశాలల్లో మౌలిక వసతులు లేవని, ప్రహారీ గోడ లేకపోవడంతో సాయంత్రం వేళల్లో కళాశాల అపరిశుభ్రమవుతుందని, తరగతి గదుల్లో బెంచీలు, ఫ్యాన్స్, కిటీకలు సరిగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఖాళీగా ఉన్న పీడీ పోస్టును భర్తీ చేయాలని, లైబ్రరీలో వార్తా పేపర్లు రాకపోవడంతో విద్యార్థులు పడుతున్నారని అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో బస్సులను నడపాలని అన్నారు. కార్యక్రమంలో గుండాల ప్రసాద్, గంటెపాక శివకుమార్, గుండాల నరేష్, గట్టు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల పర్యవేక్షణకు ప్రత్యేక యంత్రాంగం




**ప్రజాపక్షం/ రామన్నపేట:** ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణకు ప్రభుత్వం ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య అన్నారు. గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదును ఆయన అందించి మాట్లాడారు. ప్రభుత్వం పాఠశాలల తనిఖీ చేయడానికి ఉపాధ్యాయులను కాకుండా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని, హెల్త్ కార్డులను నూతన విధానం త్వరలో ప్రకటించి విజయవంతంగా అమలయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్, సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్‌కుమార్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాసరాజు యాదగిరి, మంకాల కుమారస్వామి, కోశాధికారి కర్నె త్రివేణి, ప్రసాద్, నాయకులు మట్టారెడ్డి, పల్లె మోహన్‌రెడ్డి, వెంకటయ్య, మేడి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పూజలు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని మానాయికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగదేవమ్మ ఆలయాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ తదనంతరం ఆజీంపేట గ్రామంలో ఇటివల లింగాల అశోక్ గౌడ్ వాళ్ల నాన్న మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం



**ప్రజాపక్షం/కోదాడ:** ఇంజనీరింగ్, డిగ్రీ పిజీ విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకంగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో సూర్యానారాయణకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చందర్‌రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవిలు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిఫ్‌ను, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మెనిఫెస్టోలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని, విద్యార్థులకు అండగా ఉంటామని చెప్పి ఇంత వరకు ఎలాంటి సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమన్నారు. గత నెలలో అందాల పోటీలకు 200 కోట్లు ఖర్చు పెట్టడానికి నిధులు ఎక్కడ నుండి వచ్చాయని వారు ప్రశ్నించారు. వెంటనే ఫీజురియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు కామళ్ల ఉదయ్, పులిరాఖి, డి.వేణు, గుండు ఉమేష్, యశ్వంత్, నూనె కళ్యాణ్, రాము, రమ్య, శైలజ, శ్రీదేవి, సాహితి పాల్గొన్నారు.

# పిఎసిఎస్ సిఇఒపై దాడి హేయమైన చర్య



**ప్రజాపక్షం/తుంగతుర్తి (జాజిరెడ్డిగూడెం):** పిఎసిఎస్ సిఈవోపై దాడి హేయమైన చర్య అని పిఎసిఎస్ చైర్మన్ మారిపెద్ది మంగమ్మ, వైస్ చైర్మన్ కొనతం స్టాలిన్‌రెడ్డి లు అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం పిఎసిఎస్‌లో రైతులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 1వ తేదీన సిఈవో ఊర సత్యానారాయణ రైతులకు ఎరువులు పంపిణీ చేస్తుండగా డిసిఎంఎస్‌కు సంబంధించిన వ్యక్తి ఇందుర్తి జితేందర్ రెడ్డి పిఎసిఎస్ సిఈవో సత్యనారాయణ, ఎల్గూరి వెంకన్నపై దాడిచేసి గాయపర్చడం సరైన చర్యకాదన్నారు. గత 30 సంవత్సరాలుగా పిఎసిఎస్‌లో ప్రజలకు సేవలు చేస్తున్న సత్యనారాయణపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిజేపి నాయకులు మీలా కృష్ణయ్య మాట్లాడుతూ అధికారులపై ప్రత్యక్ష దాడి చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఇలాంటి దాడి వల్ల తిమ్మాపురం గ్రామంలో అభివృద్ధి పనులు ఆగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సభ్యులు చల్లా వేణుదర్‌రెడ్డి, మంగదొడ్ల మల్లయ్య, బొల్లం సుజాత, జ్యోతుల రాంబయమ్మ, సందీప్, అమరేందర్‌రావు, బొందమ్మ, నాగయ్య, సత్యనారాయణ, మధుసూదన్, పాలెల్లి శ్రీను, చామకూరి లక్ష్మయ్య, జిడిస్వామి పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలను పెంచాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (ఎస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లను పెంచి వాటిని బతికించాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి భానునాయక్ అన్నారు. గురువారం నెమ్మికల్ ప్రభుత్వ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత ఏడాది కన్నా ఈ ఏడాది 30శాతం అడ్మిషన్లను పెంచే బాధ్యత అధ్యాపకులు తీసుకోవాలని సూచించారు. కళాశాల పరిసర ప్రాంతాల్లోని పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను జూనియర్ కళాశాలలో చేర్పించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన టాయిలెట్స్, లైబ్రరీ, రీడింగ్ రూమ్స్, తరగతి గదులు, పర్నిచర్, ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామన్నారు. సూర్యాపేట జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయని, వాటిల్లో ప్రవేశాల శాతం పెంచేందుకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. నెమ్మికల్ కళాశాలలో ఇప్పటి వరకు 127 అడ్మిషన్లు జరిగాయని, ఇంకా పెంచాల్సిన బాధ్యత అధ్యాపకులు తీసుకోవాలని కోరారు. ప్రతి తరగతి గదిలో 40 మంది విద్యార్థులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గతంలో 2200 అడ్మిషన్లు ఉన్నాయని, ఈ ఏడాది 3500 కు పెంచే బాధ్యత తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ గుణగంటి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ రైతుల పొలాల్లో మట్టి నమూనాలు సేకరణ



**ప్రజాపక్షం/మునగాల:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే ప్రకృతి వ్యవసాయ పథకంలో ప్రతి ఒక్క రైతు భాగస్వామ్యం కావాలని మండల వ్యవసాయశాఖ అధికారి బి.రాజు అన్నారు. గురువారం మండలంలోని బరాఖత్‌గూడెం, ముకుందాపురం గ్రామాల్లోని 125 మంది రైతుల పొలాల వద్ద మట్టి నమూనాలను సేకరించారు. ప్రకృతి వ్యవసాయం సాగు పద్ధతులు, మెళకువలుపై కెవికె గడ్డిపల్లిలో రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు, రైతులకు రెండు సంవత్సరాల తర్వాత ప్రకృతి వ్యవసాయం సర్టిఫికెట్ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రేష్మా, నాగు, రమ్య, భవాని పాల్గొన్నారు.

## వర్షాకాలంలో విద్యుత్ వినియోగంలో రైతులు జాగ్రత్తగా ఉండాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** రైతులు విద్యుత్ ప్రమాదాల నుండి జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్‌పి కె.నర్సింహా గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వర్షకాల సమయంలో కరెంట్ స్తంబాలు, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వాతావరణ పరిసరాలు పదునుగా ఉండి రైతులు ప్రమాదాల బారీన పడి మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయని, రైతులు కరెంట్ తీగలు, స్తంబాలతో అప్రమత్తంగా ఉండాలని కోరారు. వ్యవసాయ సంబంధిత విద్యుత్ తీగలు తెగడం లాంటి ఏవైనా సమస్యలు వస్తే రైతులు సొంతంగా చేసుకోవద్దని, సంబంధిత అధికారులను ఆశ్రయించాలని, లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ఫోన్ చేసి ఎలక్ట్రిసిటి ఉద్యోగుల సేవలు ఉపయోగించుకోవాలని, అత్యవసర సమయంలో పోలీస్ సేవలను డయల్ 100 పోన్ చేయాలని కోరారు.

## ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెబుదాం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులను వినియోగించాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంతరెడ్డి సూచించారు. గురువారం అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటి 100 రోజుల కార్యచరణలో భాగంగా తాళ్లగడ్డలో 29వ వార్డులో ప్రజలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం క్లాత్ బ్యాగులను ప్రజలకు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న గ్రీన్‌క్లబ్ ట్రస్టు వ్యవస్థాపకుడు ముప్పారపు నరేందర్, టెర్రస్ గార్డెన్ అసోసియేషన్ నిర్వాహకులు నల్లపాటి మమత శ్రీకాంత్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఈఈ సత్యారావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సారుగండ్ల శ్రీనివాస్, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టిఎంసి శ్వేత, మాజీ కౌన్సిలర్ అనంతుల యాదగిరి, మిరియాల వెంకటేశ్వర్లు, జవాన్ వేణు, ఆర్పీలు, మహిళ సంఘాలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి




**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత భావిభారత పౌరులుగా విద్యార్థులపై ఉందని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీడే దినోత్సవం పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులు, పట్టణంలోని ట్రినిటీ విద్యార్థుల భాగస్వామ్యంతో పుర వీధులపై ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సీనియ ర్ అసిస్టెంట్ టి.రఘుపతి, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, టిఎంసి కవిత, పారిశుద్ధ కార్మికులు, త్రినిటీ పాఠశాలల చైర్మన్ కృష్ణారావు ప్రిన్సిపల్ మంజుల, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం అడ్డగూడూర్ మండలం డి.రేపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చిప్పలపల్లి ముత్తయ్య దశదినం సందర్బంగా అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సహకారాన్ని అందించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ వారితో పాటు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, రేపాక మాజీ సర్పంచులు కంచర్ల చలపతి రెడ్డి, సూరారం బిక్షం పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/చండూరు:** ప్రభుత్వం నిర్వహిస్తున్న రైసింగ్ తెలంగాణ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం చండూరు మున్సిపల్ పారిశుద్య కార్మికులకు మండల వైద్యాధికారి డాక్టర్ మాస రాజు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. నిత్యం పారిశుద్య కార్యక్రమంలో పాల్గొనే కార్మికులకు వ్యాధులు సోకే అవకాశం ఉండటంతో వైద్య శిబిరంను నిర్వహించినట్లు డాక్టర్ మాస రాజు తెలిపారు. కార్మికులకు బిపి ,షుగర్ తో పాటు ఇతర పరీక్షలు నిర్వహించి మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చండూరులో ఎఐవైఎఫ్ మండల 15వ మహాసభ

**ప్రజాపక్షం/చండూరు:** నేడు చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నర్సింహ్మ భవనంలో ఏఐవైఎఫ్ చండూరు మండల 15వ మహాసభను నిర్వహిస్తున్నట్లు ఎఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కొంరెడ్డి సాయి తెలిపారు. ఈ మండల మహాసభకు ముఖ్య అతిధులుగా వైఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు బూడిద సురేష్ , తీర్పారి వెంకటేశ్వర్లు , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య , సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కమార్ లు హాజరు కానున్నారని తెలిపారు. ఈ మహాసభలో యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రానికి చెందిన చెట్లపల్లి శ్రీనివాస్ గురువారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సుమారు రూ. 5వేల విలువ చేసే బ్యాగులు, నోట్ బుక్స్, వాటర్ బాటిళ్లను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో నాగేశ్వర్ రావు మాట్లాడుతూ పేద పిల్లలకు ఉచితంగా బ్యాగులు పంపిణి చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయ, ఉపాధ్యాయుడు ఏరుకొండ అంజయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# 13న సిపిఐ చౌటుప్పల్ మండల 7వ మహాసభ



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ఈ నెల 13న చౌటుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించే సిపిఐ చౌటుప్పల్ మండల 7వ మహాసభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని పైలాన్ పార్క్ ఆవరణలో మహాసభ కరపత్రాల ఆవిష్కరణ చేశారు. అనంతరం గాలయ్య మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, అనేక ప్రజాపోరాటాలు త్యాగాలు చేసి ఎన్నో ఒడిదుకులను ఎదుర్కొని నిలబడ్డ పార్టీ సిపిఐ అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు పార్టీలకు అతీతంగా పనిచేయాలని, అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులను మంజూరు చేయాలని అన్నారు. చౌటుప్పల్ మండలంలో ఉన్న ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలు నిర్వహిస్తమన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌పిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొందూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నరసింహ, బద్దుల సుధాకర్, బోయ మంకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కాపాడాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ భూములలో వలిగొండ రోడ్డు నాలాలో బోరు వేసి అక్రమ నిర్మానాలు నిలిపివేయాలని కోరుతూ గురువారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ వలిగొండ రోడ్డు లోని నాలా గతంలో కూడా నిర్మానాలు చేపట్టగా గత కలెక్టర్ ఆదేశాల మేరకు తొలిగించారని ప్రస్తుతం మళ్ళీ ఆక్రమణదారులు కబ్జా చేసి అక్రమం గా నిర్మానాలు చేపడుతున్నారన్నారు. వాణాకాలంలో అధిక వర్షపాతం నమోదవుతే ఊర చెరువు నుండి వచ్చే నీరు బయటకు వెళ్లకుండా బ్యాక్ వాటర్ పెరిగి చౌటుప్పల్ పట్టణ ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని తక్షణమే అక్రమ అభిమానాలను నిలిపివేయాలన్నారు. అలాగే చౌటుప్పల్ ఫైర్ స్టేషన్ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు అండదండలతో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి బోర్ వేయడం జరిగిందని ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మానాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, దూడల భిక్షం గౌడ్, రమణ గోని శంకరయ్య, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఉబ్బు బిక్షపతి, కట్ట కృష్ణ, కాసుల వెంకటేశం, గోశిక పురుషోత్తం, వనం ధనంజయ, కడారి ఐలయ్య, ఉష్కాగుల నాగరాజు, పబ్బు వంశీ, గుండబోయిన వేణు, ఓరగంటి భానుప్రకాష్, కానుగు శేఖర్, ఇటుకల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** ఎరువుల దుకాణాల వ్యాపారుల రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ఎరువుల దుకాణాదారులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని అన్నారు. ఎవరైనా దుకాణాదారులు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా అమ్మకాలు జరిపినా, నాసిరకం విత్తనాలు, ఎరువులు విక్రయించినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు ఈపాస్ యంత్రం ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలన్నారు. రైతులు ఎరువులను, విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండలంలో సరిపడినంత యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఎక్కువ మొత్తంలో కాకుండా అవసరానికి తగ్గట్లుగా కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏవో శివరాంకుమార్, డీలర్లు ఉన్నారు.




# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు. ఈసందర్భంగా చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, బాణా సంచా పేల్చారు. ఈసందర్భంగా మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి ఆయన నివాసంలో గ్రామ పంచాయతీ కార్మికులకు, కార్యకర్తలకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, యూత్ అధ్యక్షుడు మంగ్యానాయక్, ఏకుల సురేష్, లాలునాయక్, మధునాయక్, అశ్విన్ రెడ్డి, జితేందర్‌యాదవ్, తుకారం, ఇస్లావత్ సురేష్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల రిపేర్లు చేయించాలి

**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లా కలెక్టర్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో గురువారం జరిగిన సమావేశంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ కె.భాస్కర్ రావు జిల్లాలోని భవిత కేంద్రాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల రిపేర్ల గురించి పలు సూచనలు చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సరిపడా సౌకర్యాలు ఉండే విధంగా పక్కా భవనాలున్న భవిత కేంద్రాలలో రిపేర్లు చేయించాలని, నూతనంగా నిర్మించే కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల రిపేర్లలో ప్రత్యేక అధికారుల భాగస్వామ్యంతో పనులు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా బాలికలకు సరిపోను టాయిలెట్లు, నీటి సౌకర్యం మరియు ప్రహరీ గోడ నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ఏడిఎన్ ప్రశాంత్ రెడ్డి, ఈడబ్ల్యూడిసి ఈఈ డి.శైలజ, డిఈఈ శివకుమార్, ఏఈలు, విద్యా శాఖ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## 14న తిరుమలగిరిలో సిఎం సభ



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** ఈనెల 14న తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్నారు. ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేలు పిలుపునిచ్చారు. గురువారం అడ్డగూడూరు మండలకేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలులో భాగంగా రేషన్ కార్డులు తుంగతూర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి మున్సిపాలిటీలో ప్రారంభించడానికి ముఖ్యమంత్రి రావడం సంతోషంగా ఉందని అన్నారు. నన్ను అత్యదిక మెజారిటీతో గెలిపించిన ప్రజలు బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ మండలపార్టీ అద్యక్షులు నిమ్మనగోటి జోజి, సింగిల్ విండ్ చైర్మన్ నిరంజన్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు, లింగాల నర్సిరెడ్డి, వల్లంభట్ల రవిందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఒక మార్పు - అభివృద్ధికి మలుపు

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మునిసిపాలిటీ పరిధిలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కవర్స్ నిషేదించాలని కోరుతూ గురువారం దేవరకొండ పురపాలక కార్యాలయం నుండి పట్టణ పుర వీధుల గుండా ప్లాస్టిక్ నిషేందించాలని కోరుతూ వేషాదారణతో ఉన్న వ్యక్తితో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ సుదర్శన్ మాట్లాడుతూ స్వచ్ఛ పురపాలక ధ్యేయంగా దశల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈసందర్భంగా మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు వార్డ్ ఆఫీసర్స్, ఆర్పీలతో కలిసి ప్లాస్టిక్ వద్దు జూట్ బ్యాగు లే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ మీనాక్షి సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్వీరాన్‌మెంట్ ఆఫీసర్ శక్రునాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆర్థికసాయం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన కట్టెకోల శ్రీమన్నారాయణ బ్రెయిన్‌స్ట్రోక్‌తో సూర్యాపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి రూ.1లక్షా 50వేలు ఆర్థికసాయం అందజేశారు. చికిత్స పొందుతున్న శ్రీమన్నారాయణ ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన తొందరగా కోలుకోవాలని భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు వెంకన్న, వల్దాసు దేవేందర్, నాయకులు రమేష్‌నాయుడు, కృష్ణ పాల్గొన్నారు.

## వేమన్‌రెడ్డి పుట్టినరోజు




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనతో కేక్ కట్ చేయించి, స్వీట్లు తినిపించారు. పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు, కాంగ్రెస్ సినియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్, మాడ్గుల యాదగిరి పాల్గొన్నారు.

## రూ. 5వేల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త మాజీ వార్డ్ మెంబర్ గట్టు అశోక్ గత కొన్ని నెలల క్రితం లారీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కుడి కాలుని కోల్పోవడం జరిగింది. వారి పిల్లల చదువుల కోసం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ రూ.5000, 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, సాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజీమ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, నాయకులు నాతి రాజు, రంగ సత్యనారాయణ, పంజాల కృష్ణమూర్తి, విద్యార్థి విభాగం అధ్యక్షులు గడ్డం సతీష్, గట్టు శంకర్, మాధ సత్తయ్య, బండ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## హమాలీ కార్మికుడు కిష్టయ్యకు న్యాయం చేయాలి



**ప్రజాపక్షం/యాదాద్రి :** హమాలీ కార్మికుడు కిష్టయ్యకు న్యాయం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. గురువారం హమాలీ కార్మికుడు కిష్టయ్యను ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ వలిగొండ మండలం శుంకిశాల గ్రామానికి చెందిన మొగిలిపాక కిష్టయ్య గత 18 సంవత్సరాలుగా వలిగొండ అగ్రికల్చర్ మార్కెట్‌లో హమాలీగా పనిచేస్తుడు. గత నెల గోదాములో లారీ లోడ్ చేస్తుండగా భద్రతా లోపం కారణంగా లారీ పై నుండి కింద పడిపోవడంతో తలకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రికి తరలించారు. బాధితుడు కిష్టయ్య తలకు తీవ్ర గాయాలు కావడంతో లేవలేని స్థితిలో మంచానికే పరిమితం అయ్యాడని వాపోయారు. కాగా ఈ విషయం జరిగి నెల రోజులు గడుస్తున్నపటికీ వలిగొండ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమానాయక్, సెక్రెటరీ, సూపర్‌వైజర్ రమేష్, సివిల్ సప్లయర్ రెహమాన్, డిఎం హరికృష్ణలు ఇంత వరకు పట్టించుకున్న పాపానపోలేదని అన్నారు. నిరుపేద కుటుంబమైన కిష్టయ్యకు ఇప్పటి వరకు రూ.5 లక్షల వరకు ఖర్చు అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య కుమారుడు మొగిలిపాక శివ, శుంకిశాల మాజీ సర్పంచ్ మొగిలిపాక నర్సింహ, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కిరణ్ మహారాజ్, శ్రీకాంత్ మహారాజ్, మహేష్, కృష్ణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

## అగ్ని భద్రత అనుమతి లేని పాఠశాలలపై చర్యలు



**ప్రజా పక్షం /నల్లగొండ టౌన్:** అగ్ని భద్రత అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల పై కఠిన చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖా ఎడి కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా కట్టా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు అగ్ని భద్రత అనుమతి లెకుండ నడుస్తున్నాయని విద్యా శాఖాధికారులు పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాని ఫణంగా పెడుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా కొన్ని పాఠశాలలు అనుమతులు లేకుండా నడుస్తున్నాయని, కొన్ని పాఠశాలలు ఒక అనుమతి మీద 4,5 పాఠశాలలు నడిపిస్తున్నారని అటువంటి వాటిమీద ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవట్లేదని తెలిపారు. పట్టణంలో దాదాపు 60శాతం పాఠశాలలు అగ్నిమాపక శాఖ అనుమతి తీసుకోలేదని ఈ విషయం పై ఆధారాలతో సహా ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని ఈ వారం,పది రోజుల్లో చర్యలు తీసుకోకపోతే జూలై 3వ వారంలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం , అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపడుతామని హెచ్చరించారు..ఈ కార్యక్రమము లో పట్టణ అధ్యక్షుడు అంబటి ప్రణీత్, నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు జెట్టి శివప్రసాద్, నాయకులు జనంపల్లి జాన్‌ప్రేమ్, చెడుబుద్ధి రమేష్, అంగోతు బాలాజీ నాయక్ ,చింత మధు, భరత్, నాణిక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకరి నేత్రదానం.. ఇద్దరి అంధులకు కంటి చూపు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** పట్టణం లోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన రిటైర్డ్ టీచర్, సామ శంబులింగారెడ్డిమృతి చెందారు. వీరి కుటుంబ సభ్యులు అనుమతితో గురువారం డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ బచ్చలకూర జానీచే 140 వ నేత్రదాన సేకరణ చేశారు. అదేవిధంగా ఓల్డ్ సిటీ ప్రాంతానికి చెందిన రావిళ్ళ వెంకటనారాయణ అనారోగ్యంతో స్వర్గస్తులైయ్యారు. ఇట్టి విషయం యువ ఫ్లక్సీ సెంటర్ ఓనర్ నగేష్ ద్వారా తెలియడంతో మృతుని భార్య ఇందుమతి, కుమారుడు సాయినితిన్, కుమార్తె సంయుక్త, తల్లి కొండమ్మ ల అనుమతితో వీరి బంధువులైన బండారు మనోజ్ కుమార్ బండారు ప్రసాద్ సమక్షంలో, డాక్టర్ నితీష, డాక్టర్ రోహిత్‌ల ఆధ్వర్యంలో 141వ నేత్రదానము ను సేకరించారు. ఈ సందర్భంగా ఐ డొనేషన్ సెంటర్ ట్రస్టు చైర్మన్ లయన్ కెవి ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్, మేనేజర్ డాక్టర్ పుల్లారావు లు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐ డొనేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసి, నేత్రదాన సేకరణ ప్రాముఖ్యతను ప్రజలందరికీ విశేషంగా ప్రచారం చేయడంతో పాటు ఒక ప్రత్యేకమైన కెనోపి ను ఏర్పాటు చేసి విస్తృతంగా అవగాహన శిబిరాలు నిర్వహించడం ద్వారా నేత్రదానాల సంఖ్య భారీగా పెరుగుతుందని వారు తెలిపారు. గడిచిన 8 నెలల కాలంలో 141 దాతల నుండి సేకరించిన 282 కార్నియా అను కంటి పొరల ద్వారా 282 మంది కార్నియా అంధులకు కంటిచూపును అందించి వారి కుటుంబాలలో వెలుగులు నింపామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ దామర యాదయ్య, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, కోశాధికారి డాక్టర్ కొనకంచి విజయ కుమార్, డాక్టర్ ప్రనూష తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి రోడ్డు పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** పట్టణంలో అసంపూర్ణంగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని బిజేపి మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీరేశంకు వినతి పత్రం సమర్పించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమేవేశంలో వారిని కలిసి మండలంలో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అధేవిధంగా నార్కట్‌పల్లి నుండి మాండ్ర గ్రామానికి వెళ్ళే రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికి పనులు చెప్పట్టడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో బాజపా మండల ఉపాధ్యక్షులు నోముల నాగరాజు, మల్లెబోయిన రామలింగం, ప్రదాన కార్యదర్శి బిళ్ళకంటి శ్రీకాంత్, మండల నాయకులు వడ్డెగోని రామలింగం, నడింపల్ల పార్థసారథి, పాలకూర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## 15ఏళ్ల తర్వాత న్యాయ విజయంతో కిషోర్ వెలమకన్నికి న్యాయం



**ప్రజాపక్షం/చింతలపాలెం:** తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం శోభనాద్రిగూడెంకు చెందిన కిషోర్ వెలమకన్ని కి 15 ఏళ్ల తర్వాత అమెరికా కోర్టులో న్యాయం లభించింది. 2010లో ఒక వ్యక్తి ఇంట్లో జరిగిన కుక్కకాటు ఘటనపై ఆయన కోర్టులో కేసు వేశారు. 2010 ఏప్రిల్ 22న కోర్టుకు ఆయనకు అనుకూలంగా తీర్పి ఇచ్చి డ్యామేజస్, వడ్డీ న్యాయ ఖర్చులు కలిపి డాలర్ రూ.10,359.90 మంజూరు చేసిందని తెలిపారు. అయితే కోసులో ప్రత్యర్థి ఆస్తి మీద అప్పులు ఉండటంతో వెంటనే రకంగా డబ్బు రాలేదు. ఇప్పుడు ఆమె ఆ ఆస్తిని అమ్మే సమయంలో కిషోర్ తీర్పు అమలు చేయాల్సి వచ్చిందని న్యాయవాదులు తెలిపారు. దీంతో మొత్తం డాలర్ రూ.29,092.91 వసూలయ్యింది. లాయర్ ఫీజులు, ఇతర ఖర్చులు మినహాయించి చివరకు డాలర్ రూ.18,429.83, భారత్‌లో రూపాయి (రూ.24.27 లక్షలు) కిషోర్‌కు అందనుంది. ఈ కేసు ద్వారా ఎంతకాలమైన న్యాయం తప్పకుండా జరుగుతుందనే విషయాన్ని కిషోర్ చాటిచెప్పారు. అన్యాయం ఎదురైన ప్రతి వ్యక్తికి ఇది ఒక మోటివేషన్ కావచ్చు.

## మహిళా సంఘాల పనితీరు అద్భుతం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలో పనిచేస్తున్న మహిళా సంఘాల పనితీరు అద్భుతంగా ఉందని ఎన్ఐఆర్‌డి కోఆర్డినేటర్ అభిషేక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల మహిళా సమైక్య భవనాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాలు మండల మహిళ సమైక్యల పనితీరును త్రిపుర బ్యాంకర్స్ టీం పరిశీలించారు. ఈ సందర్భంగా అభిషేక్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి బ్యాంకు రుణాల చెల్లించడం ప్రభుత్వము అందించే ఆర్థిక సహాయంతో అభివృద్ధి చెందారని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు ఆయన వెంట డిఆర్డిఓ కోట జంగారెడ్డి డిపిఎంలు ప్రభాకర్, వెంకటేష్, బాలరాజు, రవీందర్, ఏపిఎంలు, శ్రీనివాస్, మల్లేశం, మండల సమైక్య అధ్యక్షురాలు ప్రజావాణి, సీసీలు, మల్లేశం శ్రీలత నర్మదా, సంఘాల సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించాలంటూ తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** విద్యార్థులకు రావలసిన రూ.7500 కోట్ల ఫీజు బకాలయిను వెంటనే విడుదల చేయాలంటూ బీసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ తహశీల్దార్ కార్యాలయాన్ని జూనియార్ కాలేజి విద్యార్థులతో ముట్టడి చేసి తాళం వేశారు. గురువారం బీసి సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బీసి విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ , ఎడ్ల మహాలింగం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయన్ని ముట్టడించి కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసి సంఘం యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, కావట్టి సత్యనారాయణ, మల్లేష్, శిరీష, రమాదేవి, వైష్ణవి, సుకుమార్, వారాహి, మనీషా, మానస తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం ఎంఎల్‌ఏ బాలునాయక్‌ను కలిసిన ఆర్‌డబ్ల్యూఎస్ డిఈఈ నగేష్, జటావత్‌తండా మాజీ సర్పంచ్ సుశీలలక్ష్మ ణ్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

# 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం కదం తొక్కాలి

## తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం



**ప్రజాపక్షం/సూర్యాపేట:** కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజేపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని, జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం కదం తొక్కాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక సూర్యాపేట జిల్లా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిచారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్‌కోడ్‌లు తీసుకవచ్చిందన్నారు. కార్మికవర్గం అనేక పోరాటాల ఫలితంగా లేడర్‌కోడ్‌లు అమలుకు ఆలస్యం ఆయినా ప్రస్తుతం వాటిని అమలు చేసే కార్మిక వర్గం హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. 202526 డబ్జెట్‌లో కార్పోరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందన్నారు. భారత రాజ్యంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కార్మికవర్గం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేయాలన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు ఇస్తామన్న 12వేలు నేటికి అమలు కాలేదని, ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రతిష్ట పరిచి 16 రకాల నిత్యావసర వస్తువులను పేదలందరికి అందించాలన్నారు. ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బిజేపి ప్రభుత్వం ఈ 11 సంవత్సరాల కాలంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆ సంఘాల జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జునరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, మట్టపల్లి సైదులు, కోటగోపి, ఏకలక్ష్మి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎం.రాంబాబు, దండా వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, జె.నర్సింహరావు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బాలునాయక్ జన్మదినం

**ప్రజాపక్షం/డిండి;** దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పుట్టినరోజు సందర్భంగా గురువారం డిండి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిండి మండలబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిరుపతి, యువజన కాంగ్రెస్ డిండి మండల అధ్యక్షులు సాయి, మండల వైస్ ప్రెసిడెంట్ వెన్నెల, సినియర్ నాయకులు సుమిత్‌రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, ఖలీమ్, ప్రభాకర్‌రెడ్డి, నరేష్, వెంకటేష్, లక్ష్మ ణ్, భీముడు, ఖయ్యూమ్ పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ ఉండవెల్లి :** గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని అల్లంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే నివాసం దగ్గర గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. సర్పంచుల కాలంలో సమాన వేతనం అందజేసేవారని. ప్రస్తుత కాలంలో జీతాలు సక్రమంగా చెల్లించకపోవడం జీతాలు తగ్గించి మూడు నెలలకోసారి చెల్లించడం వలన కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేనీ కోరారు. ఎమ్మెల్యే విజయ్ మాట్లాడు తూ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



## వ్యవసాయ మార్కెట్ ఉద్యోగుల నిరసన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మహబూబ్‌నగర్ మార్కెట్ కార్యదర్శి భాస్కర్‌పై ఆ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు ఎదుట మార్కెట్ కమిటీ జిల్లా అధ్యక్షుడు బి.మధుబాబు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి పునరావృతం కాకుండా మార్కెటింగ్ శాఖ మంత్రి, డైరెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఇ.వెంకటేశం, సూపర్‌వైజర్‌లు శ్రీహరి, శ్రీకాంత్, సుజాత, రమా, ఉమా, స్రవంతి, చెన్నానాయక్, రవి, నాగార్జునచారి తదితరులు పాల్గొన్నారు.

## బిసి గరుకులాల ఆర్‌సిబగా బిసి అధికారిని నియమించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నల్లగొండ జిల్లా బీసీ గురకులాల ఆర్‌సీవోగా బీసీ అధికారిని నియమించాలని కోరుతూ గురువారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్‌లు హైద్రాబాద్‌లోని రాష్ట్ర బీసీ గురుకులాల సెక్రటరీ బడుగుల సైదులుకు వినతిపత్రం అందచేసి వారు మాట్లాడుతూ ప్రస్తుత ఆర్‌సీవో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ కార్యాలయానికి రాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. బీసీ గురకుల సొసైటీల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ , రెగ్యులర్ ఉద్యోగాల్లో రోస్టర్ పద్ధతిని పాటించకుండా బీసీ అభ్యర్థులకు దక్కాల్సిన వాటా దక్కకుండా అన్యాయం జరిగిందన్నారు. సతీష్, మురళీ, రవి, నాగరాజు ఉన్నారు.



## శాంతి భద్రతలను కాపాడుతూ, సత్వర న్యాయానికి కృషి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** నల్గొండ జిల్లా ఎస్పి శరత్‌చంద్ర పవార్ బుధవారం అర్ధరాత్రి దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలోని పరిసరాలు, సిబ్బంది పనితీరు, రిసెప్షన్ మేనేజిమెంట్, ఉమేన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్‌అప్, ఎస్‌హెచ్‌వో గది తదితర ప్రదేశాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, శాంతి భద్రతలను కాపాడుతూ, సత్వరమే న్యాయం చేసేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు సిసి టీవిల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వినియోగాలపై ప్రజలకు, విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని అన్నారు. పగలు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ చేస్తూ, పాత నేరస్థుల కదలికలపై నిఘాపెడుతూ, బహిరంగ ప్రదేశాల్లో ఎవరు కూడా మద్యం సేవించకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఎస్ఐ అజ్మీర రమేష్‌కు సూచించారు. అసాంఘీక కార్యకలాపాలు, గంజాయి, జూదం, అక్రమ ఇసుక, రేషన్ బియ్యం రవాణా లాంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా ఉండి, జవాబు దారిగ సత్వర న్యాయం జరిగేలా పనిచేయాలని అన్నారు. ఆయన వెంట కొండమల్లేపల్లి సిఐ నవీన్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అథ్లెటిక్స్‌లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థి విజయకేతనం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గత నెల 29న నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన అథ్లెటిక్స్ అండర్14 పోటీల్లో ట్రైయత్లాన్‌బిలో స్థానిక హౌసింగ్‌బోర్డులోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కెతావత్ శ్రీధర్ జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో గెలుపొందారు. ఈ నెల 6న వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత పొందారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్ విద్యార్థిని అభినందించి మాట్లాడారు. మా స్కూల్‌లో విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని, పిల్లలకు శిక్షణ గల వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఆసక్తి ఉన్న విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జెస్సీ జయరాజన్, పాఠశాల హెచ్‌ఎం సుజయ్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు నీలం రమేష్, శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు చెల్లించాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యు నాయకులు గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇందూరు సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బకాయిలను విడుదల చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో పోలే పవన్, కొండేటి మురళీ, మాధవి, స్వాతి, ఉమామహేశ్వరి, స్వప్న, రాజు, వెంకటేష్, ప్రభాకర్, సోయల్, వెంకటేశ్వర్లు, హరి, రామన్న, నరసింహా పాల్గొన్నారు.

## పచ్చదనం కోసం మొక్కలు



**ప్రజాపక్షం/ ఉండవెల్లి :** తుఫాను ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాలకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమం బొంకూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రిజియా బేగం ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని బొంకూరు గ్రామంలో అల్లంపూర్ చౌరస్తా కి వెళ్లే రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. నర్సరీ నుంచి మొక్కలు పెంచి నాటుతున్నట్లు తెలిపారు. కానుగ చింత వేప తదితర వంటి మొక్కలను విరి విరి గా నాటుతున్నట్లు వాడు తెలిపారు. రోడ్ల కి ఇరువైపులా కాళీ ప్రదేశాల్లోనూ పచ్చదనం కోసం మొక్కలే నాటుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు వాచర్లు కూలీలు పాల్గొన్నారు.

## 'బైక్ మెకానిక్ డే' జెండా ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** ఎర్రవల్లి మండల కేంద్రం లోని బైక్ యూనియన్ సభ్యుల ఆహ్వానం మేరకు బైక్ మెకానిక్ డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి మెకానిక్ డే సందర్భంగా యూనియన్ సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన ఇటిక్యాల మండలం మాజీ ఎంపీపీ భర్త శ్రీధర్ రెడ్డి వారితో పాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మోటార్ సైకిల్ ర్యాలీ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈనెల తొమ్మిదిన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ అఖిలపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గురువారం అఖిలపక్ష కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పాత మున్సిపాలిటీ, కమాన్‌బజార్, గ్రెయిన్ మార్కెట్, గాంధీచౌక్, కాల్వొడ్డు, నయాబజార్ సెంటర్ మీదుగా జూబ్లీ క్లబ్ వరకు సాగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో కార్పొరేట్ అనుకూల కార్మిక, కర్షక వ్యతిరేక ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఎన్నికలకు ముందు మూడు వ్యవసాయ నల్ల చట్టాలపై తప్పు తెలుసుకున్నామని వాటిని రద్దు చేస్తామన్న మోడీ ఇంత వరకు వాటిని రద్దు చేయలేదన్నారు. వందేళ్ల పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి తీసుకు రావడంలో మోడీ అంతర్యం ఏమిటో అర్థమవుతుందన్నారు. వ్యవసాయ రంగంలోకి విదేశీ, స్వదేశీ కార్పొరేట్లను అపరిమిత ప్రవేశం చేయడానికి మోడీ మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకు వచ్చారని వారు తెలిపారు. సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన రైతులు పండించే పంటలన్నింటికి కనీస మద్దతు ధర నిర్ణయించాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రం 23 పంటలకు అమలు చేస్తున్న కనీస మద్దతు ధరకు రూ . 26.549 కోట్లు మాత్రమే అవసరమవుతాయని ఇది కేంద్ర బడ్జెట్‌లో కేవలం 0.5 శాతం మాత్రమేనన్నారు. దీనిని కూడా అమలు చేసే పరిస్థితిలో కేంద్రం లేదన్నారు. బడా పెట్టుబడిదారులకు, కోటీశ్వరులకు రూ. 16.35 లక్షల కోట్లు రద్దు చేయగలిగిన ప్రభుత్వం రైతులు పండించే పంటలకు అయ్యే ఖర్చును ఎందుకు భరించలేకపోతుందో తెలపాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను పూర్తిగా రద్దు చేసి వాటి స్థానంలో గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల తొమ్మిదిన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఖమ్మం జిల్లాతో పాటు నగరంలో ఉన్న కార్మికులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నగర అధ్యక్షులు నరాల నరేష్, ఉపాధ్యక్షులు ఎండి ఫజల్, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్‌గౌడ్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, పేరబోయిన మోహన్‌రావు, ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపూడి రవి, జిల్లా ఉపాధ్యక్షులు మిడికంటి వెంకటరెడ్డి, బాగం ప్రసాద్, కొల్లి రవికుమార్, వేముల రవికుమార్, మహిళా సమాఖ్య నాయకురాలు పోటు కళావతి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శులు తుమ్మా విష్ణు, కళ్యాణం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వై. విక్రం, భూక్యా శ్రీను, రమ్య, ఏఐకెఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసరావు, టియుసిఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య, ఉపాధ్యక్షులు కె. శ్రీనివాస్, ఏఐయుకెఎస్ జిల్లా కార్యదర్శి కొల్లేటి నాగేశ్వరరావు, ఏఐపికెఎంఎస్ జిల్లా నాయకులు హన్మంతరావు, ఆవుల మంగతాయి, బిఆర్‌టియు జిల్లా నాయకులు ఎండివై పాషా, లక్ష్మి నారాయణ, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు షేక్ సుభహన్, నాయకులు గౌని, మోహన్‌రావు, ఏఐకెఎంఎస్ నాయకులు మురళి, గంగుల శ్రీను పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం 20 గంటలు కష్టపడుతున్నా..

**-నాకు వ్యాపారాలు లేవు, కాంట్రాక్ట్ పనులు లేవు**
**-అభివృద్ధి నా ధ్యేయం: ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**



**ప్రజాపక్షం/వైరా:** వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం 24 గంటల్లో 20 గంటలు నియోజకవర్గ అభివృద్ధి కోసమే పాటుపడుతున్నానని నాకు ఎలాంటి కాంట్రాక్ట్ వర్క్‌లు లేవు సొంత వ్యాపారాలు లేవు అని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. గురువారం వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు అధ్యక్షతన జరిగిన మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ 390 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు నా మీద నమ్మకంతో ఒక సోదరుడిలా ఆదరించి గెలిపించారని దానికి రుణం తీర్చుకునేందుకు 24 గంటలు సమయంలో 20 గంటలు నియోజకవర్గ అభివృద్ధి కోసమే కష్టపడుతున్నానని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఏమి తేవాలి? ఏమి తెస్తే అవసరాలు తీరతావి ఏ విధంగా నిధులు రాబట్టాలని ఆలోచన నిత్యం, నా మదిలో ఉంటుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు అందించడంలో విఫలమైందన్నారు. ఇందిరమ్మ పాలనలో ప్రతిఒక్కరూ అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు మహిళలు మాకు ఎప్పటి నుంచో ఇళ్లు రావడం లేదని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ముందు మొర పెట్టుకోవడంతో ఆగు తల్లి ఆగు ఆందోళన చెందమాకు నీకు ఇందిర్మ ఇళ్లు ఇస్తాను గొడవ చేస్తే ఇళ్లు వస్తాయా అని అక్కడే ఉన్న కమీషనర్‌ను వీళ్లకు ఇళ్లు రావాలని ఆదేశించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ చేసిన అప్పులకు ప్రభుత్వం ఇప్పటివరకు కోట్ల రూపాయలు వడ్డీ కడుతుందని రాందాస్‌నాయక్ తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున ప్రభుత్వం కృషి చేస్తుందని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అమలులో దేశానికే మోడల్‌గా తెలంగాణ నిలుస్తుందని ఉచిత బస్సు, ఉచిత కరెంటు, రైతుల రుణమాఫి చేయడం జరిగిందని, రెండు నెలల్లో ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, పట్టణ, మండల కాంగ్రేస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, శీలం నర్సిరెడ్డి, బోళ్ళ గంగారావు, యువజన కాంగ్రేస్ వైరా నియోజకవర్గ అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్, బోళ్ళ గంగారావు, ఫణితి సైదులు, పమ్మి అశోక్, పొదిల హరినాథ్, గ్రంధి ప్రవీణ్, కట్ల సంతోష్, మిట్టపల్లి శ్రీనివాసరావు, ఫణితి శ్రీనివాసరావు, దార్న రాజశేఖర్, చెరుకూరి కిరణ్, కట్ల నాగరాజు, పల్లపు కొండలు, వీరంశెట్టి సీతారాములు, గుగులోతు లక్ష్మీ బాయి, బత్తుల శ్రీనివాసరావు, ఏలూరు నర్సింహారావు, అన్వర్, గుడిపుడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండల సిపిఐ మహాసభను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడ మండల కేంద్రంలో మండల సమితి సమావేశం మండల కార్యదర్శి ఓర్సు రమేష్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా నాయకులు శ్రావణ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ వందేళ్లు పూర్తి కావస్తున్నటువంటి సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీ నూతన ఉత్సహంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో గ్రామ గ్రామాన కార్యకర్తలను ఉత్సహపరుస్తూ ముందుకు సాగేవిధంగా గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు మహాసభలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈనెల ఆరున సిపిఐ తల్లాడ మండల మహాసభ ఉత్సహభరితమైన వాతావరణంలో ఆ మహాసభ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మహాసభ బడుగు, బలహీన వర్గాలకు వెన్నంటు ఉండి పని చేస్తున్నటువంటి కమ్యూనిస్టు పార్టీ నూతన నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమ నిర్మాణాలను ఆ మహాసభ ద్వారా తీర్మానం చేసుకుంటారన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో



పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నర్సింహారావు, సిపిఐ సీనియర్ నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు, రాయప్ప, పఠాన్, మాదర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదకు సిఎంఆర్ఎఫ్ చెక్కు

**ప్రజాపక్షం/మానవపాడు:** గురువారం జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండల జల్లాపురం గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కర్ణసింహరెడ్డి కృషితో ఇదే గ్రామానికి చెందిన బతికినా ఉశేన్ కుమార్తె నిర్మల సీఎంఆర్‌ఎఫ్ చెక్ ద్వారా 9500 రూపాయల చెక్కును గురువారం లక్కిరెడ్డి కర్ణసింహ రెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయ్ డు చేతుల మీదుగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు బిఆర్‌ఎస్ పార్టీ నాయకుల గ్రామ లక్కిరెడ్డి కర్ణసింహరెడ్డి మాజీ సర్పంచ్ రామ్ భూపాల్ రెడ్డి సామాజిక కార్యకర్త శాంతకుమార్ బతికిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు పుల్లారెడ్డి

**ప్రజాపక్షం/చింతకాని :** బతికినంతకాలం ఎర్రజెండా చేతపట్టి ఆదర్శ కమ్యునిస్టుగా పుల్లారెడ్డి జీవించాడని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాగిలిగొండ గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు గూడూరు పుల్లారెడ్డి దశదిన కర్మ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జమ్ముల మాట్లాడుతూ నాగిలిగొండ గ్రామంలో పార్టీ అభివృద్ధిలో పుల్లారెడ్డి కృషి మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేపూరి రవీంద్రబాబు, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పదిమల వెంకటనర్సయ్య, గ్రామ అధ్యక్షులు వేపూరి నర్సయ్య, నాయకులు పంది శేఖర్ , వేపూరి సీతయ్య, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ల నారాయణ రెడ్డి , చిన్న కృష్ణయ్య, పార్టీ శాఖ కార్యదర్శి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు,

# నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని సంతబజార్‌కు చెందిన మోటపోతుల ముత్యాలు గత కొంతకాలంగా గుండె ఆపరేషన్‌చేయించుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. సహాయం కోసం మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజితను సంప్రదించారు. గురువారం వారి ఇంటికి వెళ్లి వాళ్ల ఆర్థిక పరిస్థితి తెలుసుకొని రెండు నెలలకు సరిపడా సరుకులు, కోడిగుడ్లు, 25 కేజీల బియ్యం, కొత్త బట్టలు అందించారు. ఈ కార్యక్రమంలో మోటపోతుల హైమావతి, గుడిమెట్ల మోహన్‌రావు, ఓర్సుసీతయ్య, దేవళ్ళ కృష్ణ, బత్తుల ప్రమీల, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే రాగమయి గురువారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసి పరామర్శలు, పలకరింపులు చేశారు. మండలంలో జిడిపి పల్లి, కల్లూరు పట్టణం తోపాటు ఖాన్ ఖాన్ పేట, కొర్లగూడెం పాఠశాలలో ప్రత్యేక స్వచ్ఛంద సేవా సంస్థ సాధిఖ్ అలీ గుర్తింపుగా ఆయా పాఠశాలలో విద్యార్థులకు బెంచీలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ దేవి, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# 9న సమ్మెను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసగా ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని, పాలక ప్రభుత్వాలు కార్మికుల పట్ల అవలంభిస్తున్న మొండివైఖరికి వ్యతిరేకంగా ఈ నెల 9న అఖిలపక్షాల పార్టీల పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతిఒక్క కార్మికులు, రైతులు, పేద ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ఇల్లందు:** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను ఉప సంహరించుకోవాలని, 2025 జూలై 9న కార్మిక సంఘాలు చేపట్టిన దేశ వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఇల్లందు పట్టణంలోని విఠల్ రావు భవనంలో జరిగిన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మిక చట్టాలను కాలరాస్తుందని విమర్శించారు. జులై 4న అఖిలపక్షం ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తామని, దేశ వ్యాప్తంగా జాతీయ సంఘాలు పిలుపులో భాగంగా జులై 9న జరుగు సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, దాసరి రాజా రాం, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఏ నబి, తాల్లూరి కృష్ణ, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు రాశుద్దీన్, డి ప్రసాద్, సారంగపాణి, ఐఎన్‌టియూసి నాయకులు, గోచికొండ సత్యనారాయణ, ఎండి మహిబూబ్, టీ యూ సి ఐ నాయకులు మల్యాల వెంకటేశ్వర్లు, గుండాల వెంకన్న , తోడేటి నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు భాషా, శ్రీనివాస్, కే సుందర్ తదితరులు పాల్గొన్నారు.